# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.17.12.2024.

## <u>భవాని దీక్షల విరమణ సందర్భంగా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>

ది.21.12.2024 తేదీ నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం ది.25.12.2024 తేదీన జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు అమ్మవారి మాలాధారణ చేసి ఇరుముళ్లను (దీక్షా విరమణ) సమర్పించుకోవడానికి విజయవాడ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు.

ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు నగర పోలీస్ కమీషనర్ గారు ఇతర పోలీస్ అధికారులతో భవాని దీక్ష విరమణ బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమీక్షా సమావేశంలో ది.21.12.2024 తేదీ నుండి ది.25.12.2024 తేదీ వరకు భవాని దీక్ష విరమణ లకు చేయి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, హోల్డింగ్ ఏరియా, కేశఖండన శాలకు ఎంట్రీ మరియు ఎగ్జిట్ వివరాలపై, క్యూలైన్లలో రద్ధి, స్నానఘాట్ల వద్ధ రద్దీ, ప్రసాదం కౌంటర్ల వద్ధ రద్దీని తగ్గించి భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా మరియు గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కూలంకషంగా చర్చించడం జరిగింది.

అనంతరం పోలీస్ కమీషనర్ గారు ఇతర అధికారులతో కలిసి సీతమ్మ వారిపాదాలు సమీపంలోని హోల్డింగ్ చేయు ప్రదేశాన్ని, కేశఖండన శాల, క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, స్నానఘాట్లు పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.

**భవాని దీక్షా 2024 యాప్ ను భవానీ భక్తులు అందరూ విరివిగా ఉపయోగించి త్వరితగతిన ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలి............. నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

గతంలో భవాని దీక్షల సమయంలో భవాని భక్తులు దర్శనం, ప్రసాదాలు కోసం ఎక్కువ సేపు వేచి ఉండటం మరియు ఇతర సమాచారం తెలియక చాల ఇబ్బందిపడినారు. ఈ ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం వారు భవాని దీక్ష విరమణ చేయడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, సమాచార నిమిత్తం, వారి ప్రయాణం సులభతరం చేసి మెరుగైన సౌకర్యాలు అందించడానికి వీలుగా అవసరమైన ఒక ప్రత్యేకమైన యాప్ ను రూపొందించడం జరిగింది. ప్రభుత్వం వారు రూపొంధించిన **భవాని దీక్షా 2024** అనే మొబైల్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది.

భవాని భక్తులు ప్లే స్టోర్ నుండి భవాని దీక్షా 2024 అనే యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని వారి మొబైల్ నెంబరు ద్వారా లాగిన్ అవ్వాలి, అందులో భవానీలు తమ కొరకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు, వారి తోటి భవాని భక్తుల కోసం కూడా ధర్శనం తేది, సమయం బుక్ చేసుకోవచ్చు.

వీటన్నిటిని ఆన్లైన్ ద్వారా ముందుగా బుక్ చేసుకునే విధంగా రూపొందించడం జరిగింది. ప్రసాదాలను యూ.పి.ఐ. పేమెంట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. పేమెంట్ అనంతరం వచ్చిన క్యూ ఆర్ కోడ్ ను దర్శనం అనంతరం ప్రసాదాల కౌంటర్ నందు చూపించిన వెంటనే ప్రసాదాలను అందిస్తారు.

అంతే కాకుండా ఈ యాప్ లో పూజా విధానం కు సంబంధించిన వివరాలు, భవాని దీక్షలు ఏ తేదిలలో జరుగుతున్నాయి అనే సమాచారం, గిరిప్రధక్షణకు దారి, దర్శనం సమయాలు, అందుబాటులో ఉన్న ట్రాన్స్పోర్ట్ వివరాలు, ప్రసాదం కౌంటర్లు, ప్రధమ చికిత్సా కేంద్రాలు, అత్యవసర సేవా నెంబర్లు, మంచి నీటి సదుపాయం ఉన్న స్థలాలు, ఫిర్యాదులు చేయడాని, ప్రత్యేక కార్యక్రమాల గురించి ఈ యాప్ లో పొందుపరచడం జరిగింది. విరమణ నిమిత్తం వచ్చు భక్తులకు ఒక యాప్ లోనే పూర్తి సమాచారం అందే విధంగా ఉండేలా యాప్ ను తయారు చేయడం జరిగింది.

పవిత్రమైన భవాని దీక్షలు చేపట్టి దీక్ష విరమణ చేయడానికి విజయవాడ వచ్చు ప్రతి ఒక్కరూ ఈ **భవాని దీక్షా 2024** (Bhavani Deeksha 2024) యాప్ ను వారి వారి ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని వారికి అవసరమైన దర్శనం మరియు ప్రసాదాలను ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవాలని, ఈ యాప్ ద్వారా మీకు అవసరమైన పూర్తి సమాచారం అందుతుందని, దీని ద్వారా దీక్ష విరమణకు వచ్చిన భక్తులు సులభంగా సమాచారం తెలుసుకుని త్వరితగతిన వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవడం జరుగుతుందని తెలిపినారు. దీని ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించిన వారము అవుతామని తెలిపినారు. అంతేకాకుండా భవానీ భక్తులు మీ దగ్గర లోని సచివాలయ పరిదిలో ఉన్న మహిళా పోలీస్ వారి దగ్గరకు వెళితే వారు మీకు ఏవిధంగా డౌన్లోడ్ చేసుకోవాలి అని పూర్తి సమాచారం అందిస్తారు అని పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితో పాటు, డి.సి.పి.లు గౌతమి షాలి ఐ.పి.ఎస్.గారు, తిరుమలేశ్వర రెడ్డి ఐ. పి. ఎస్. గారు, ఉమా మహేశ్వర రాజు ఐ.పి.ఎస్.గారు, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి ఐ.పి.ఎస్.గారు, ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఎ.డి.సి.పి లు, ఏ.సి.పి. లు , ఇనస్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *